ప్రభుత్వ స్థలాలు, భూముల కబ్జాలకు పాల్పడినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ మండల పరిధిలో పలు ప్రభుత్వ చెరువులు ప్రభుత్వ స్థలా లను కొంతమంది వ్యక్తులు కబ్జాలు చేస్తున్నారని, క్రిమినల్ కేసులు నమోదుచేసి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ స్థానిక రెవెన్యూ కార్యా లయంలో హెచ్‌డిటి సుబ్బారావుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి మాట్లాడుతూ. పట్టణ పరిధిలో ఉన్న ఇటువంటి శ్రీ లక్ష్మీ శ్రీనివాస జ్యూట్ మిల్, భూముల్లో సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని దీనిపై గతంలో తహశీల్దార్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ నేటి వరకు ఎటువంటి దర్యాప్తు చేయకపోవడం వలన ఆ భూమి ఆక్రమణకు గురైందని. అలాగే ఐటిఐ కాలనీ ప్రభుత్వ స్కూల్ పక్కన ఉన్నటువంటి కొంత ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైందని, దీనిపై తక్షణమే రెవెన్యూ యంత్రాంగం స్పందించి స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఏదైతే ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్నారో ఆ బోర్డులను లెక్కచేయ కుండా భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారని అటు వంటి వ్యక్తులు పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ యంత్రాంగం ఇప్పటికైనా స్పందించకపోతే ఏదైతే కబ్జాకు గురైన భూములను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటం జరిపి పేదలకు పంచుతామని హెచ్చరించారు. పక్కా ఆధారాలతో రెవెన్యూ యంత్రాంగానికి తెలియజేసినప్పటికీ తహశీల్దార్ మౌనం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు? ఇప్పటికే పలు ప్రభుత్వ చెరువులు భూములు కబ్జాలకు గురయ్యాయని. ఇందిరమ్మ కాలనీ భూ కబ్జాలకు అడ్డగా మారిపోయిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, సిపిఐ పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, సిపిఐ పట్టణ నాయకులు పాలూరి కృష్ణ బి.తులసి పాల్గొన్నారు.

పిఎంఎస్‌వై కింద మత్స్యసంపద అభివృద్ధి

కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం : ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద జిల్లాలో మత్స్యసంపదను పెంచేందుకు చర్యలు తీసుకోవా లని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. మత్స్యసంపద ను పెంచడం ద్వారా ప్రజలకు పోషకాహారం అందటంతోపాటు, ఎన్నో కుటుంబా లకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. పిఎంఎంఎస్‌వై పథకం అమలు పై తమ ఛాంబర్‌లో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ఐదేళ్లపాటు అమలుకానుందని, ఇప్పటికే నాలుగేళ్లు ఈ పథకం క్రింద మత్స్యసంపదను పెంచేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. ఈ పథకం క్రింద మహిళలు, ఎస్సీ, ఎస్‌టిలకు 60శాతం, ఇతరులకు 40 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. ప్రస్తుత చివరి సంవత్సరంలో జిల్లాలోని 110 చెరువుల్లో చేప పిల్లల పెంపకానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పదిలక్షల చేపపిల్లలను పెంచడం ద్వారా 4వేల మంది మత్స్యకారులకు ఉపాధి లభించనుందని చెప్పారు. సుమారు 4వేల మంది మత్స్యకారులకు 9.84లక్షలను సబ్సిడీ క్రింద విడుదల చేసేందుకు కలెక్టర్ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ డిడి ఎస్.నిర్మలాకుమారి, వ్యవసాయశాఖ జెడి విటి రామారావు, పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ వైవి రమణ, డిఆర్‌డిఏ ఏపిడి సావిత్రి, డిటిడబ్ల్యూఓ శ్రీనివాస్, ఏఎల్‌డిఎం ప్రత్యూష, ఇరిగేషన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సత్య డిగ్రీ & పీజీ కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మాదకద్రవ్యాల వినియోగం, రాగింగ్ మరియు ట్రాఫిక్ నిబంధనలు, ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై అవగాహన పెంచేందుకు విజయనగరం ఒకటవ పట్టణ పోలీస్ సిబ్బంది సత్య డిగ్రీ&పీజీ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగంవల్ల కలిగే ఆరోగ్యపరమైన, న్యాయపరమైన దుష్పరిణామాలను వివరించి విద్యార్థులతో మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. రాగింగ్ అక్రమ చర్యగా పరిగణించబడుతుందని, దీనికి పాల్పడిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీటి పరిణామాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు.ఇప్పుడు పెరుగుతున్న రోడ్డుప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్న అవశ్యకతను పోలీస్ అధికారులు వివరించారు. ముఖ్యంగా, మద్యం తాగి వాహనం నడపడం తీవ్రంగా నేరమైనదని, ఇది వ్యక్తిగతంగా మాత్రమే కాదు, సమాజానికి కూడా పెను ప్రమాదాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా తల్లి తండ్రులు తమ పిల్లల పై పెట్టుకున్న ఆశలను తీర్చాలని దాని కోసం ఒక లక్ష్యం పెట్టుకొని అది నెరవేరేవరకు కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళశాల ప్రిన్సిపాల్ సాయి దేవమణి ఎస్సై గణేష్ సిబ్బంది, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో అభివృద్ధి చెందిననాడే స్త్రీసాధికారత సాధ్యం

కమిషనర్ పల్లి నల్లన్నయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : మహిళలు స్వశక్తితో అభివృద్ధి చెందిననాడే స్త్రీ సాధికారత సాధ్యమవుతుందని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లన్నయ్య అన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా మెప్మా బజారును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. వివిధ మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే నిమిత్తం మెప్మా ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. నగరవ్యాప్తంగా ఉన్న వివిధ స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను విక్రయించే నిమిత్తం పలు వస్తువులను సిద్ధం చేశారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని కమిషనర్ ఈ సందర్భంగా సూచించారు. మహిళా ఉత్పత్తులను విరివిగా కొనుగోలు చేసి వారికి చేయూతని అందించాలని కోరారు. కార్పొరేట్ మాల్స్‌కి దీటుగా ఇక్కడ ఉత్పత్తులు లభ్యం అవుతుండడం అభినందనీయమని అన్నారు. మన ఉత్పత్తులను మనమే కొనుగోలు చేయడం ద్వారా మన సమాజంలో ఉన్న స్త్రీలు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్‌ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు, వివిధ డ్వాక్రా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐసీడిఎస్ పీడీగా రుక్సానా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-విజయనగరం : ఐ.సి.డి.ఎస్. పి.డిగా రుక్సానా బేగం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా కలెక్టరు డా.బి.ఆర్.అంబెడ్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమె గుంటూరు లో సీడీపీఓగా పని చేస్తూ పదోన్నతి పై జిల్లాకు వచ్చారు.

గురుకులం పీఎంశ్రీ పనులను ఎంఈఓ దుర్గారావు పరిశీలన

విశాలాంధ్ర-వంగర : విజయనగరం జిల్లా వంగర మండలం మద్దువలసలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో జరిగే పీఎంశ్రీ పనులను మండల విద్యాశాఖ అధికారి -2 వై దుర్గారావు శుక్రవారం పరిశీలించారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో 2 కోట్లతో నిర్మిస్తున్న కబాడీ ,వాలీబాల్ కోర్టులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గురుకులంలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనము రుచి చూసి ఎంఈఓ దుర్గారావు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ ఎస్ పద్మజ, ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : ఆర్డీవో సత్యవాణి

విశాలాంధ్ర-మెరకముడిదాం : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఆర్డిఓ సత్యవాణి మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ నెంబర్ 55 ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఎటువంటి హెూర్డింగ్ బోర్డులు గాని బ్యానర్లు గాని నిషేధం అన్నారు. జనవరి 29 నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉందని ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుందని అంతవరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ ఎవరు ఉల్లంఘించిన చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంలో ఆమెతోపాటు మండల రెవెన్యూ తాహిసిల్దార్ అజు రఫీ జాన్, బుధ రాయ వలస ఎస్సై జె.లోకేష్ కుమార్, వీఆర్వో శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

10వ తరగతిలో ప్రతిభ కనబరిస్తే విమాన ప్రయాణ సదుపాయం

- విద్యార్థుల్లో ప్రేరణ, పోటీతత్వం పెంచేందుకే...
- ఉచితంగా డీఎస్సీ కోచింగ్ నిర్వహణ
- సత్యారావు మాస్టర్ దాతృత్వం

విశాలాంధ్ర- మెరకముడిదాం : మండలంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో ప్రేరణ పోటీ తత్వం పెంచేందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపన్న వలసలో తెలుగు ఉపాధ్యాయుని గా పనిచేస్తున్న మరడాన సత్యారావు ఒక ప్రకటన చేశారు. మండలంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండలం మొత్తం మీద ఎవరికి అధిక మార్కులు వస్తే, విమాన ప్రయాణాన్ని కల్పిస్తానని ప్రకటించారు. విమాన ప్రయాణానికి అయ్యే ఖర్చు భరిస్తానని మండల విద్యాశాఖ అధికారు లకు తెలుపుగా సత్యారావుని అభినందించారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీజీఏ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ

విశాలాంధ్ర-విజయనగరం : ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబెడ్కర్‌ను మర్యాదపూర్వకంగా శనివారం ఆయన ఛాంబర్‌లో కలిశారు. జిల్లా ఉద్యోగుల సంఘం సమావేశాల కోసం ఏదయినా భవనాన్ని కేటాయించాలని, శాశ్వత భవన నిర్మాణానికి స్థలాన్ని మంజూరు చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి .రామచంద్ర రావు, మరియు ఏపీ జీఏ రాష్ట్ర కార్యదర్శి యుగంధర్, జిల్లా అధ్యక్షులు కంది వెంకటరమణ, జిల్లా కార్యదర్శి బలివాడ బాల భాస్కర్, పెన్షనర్స్ సంఘ జిల్లా అధ్యక్షులు రామచంద్ర పండా, ప్రధాన కార్యదర్శి ఎం.పి.తిరుపతిరావు, రాష్ట్ర పెన్షనర్ సంఘం కార్యవర్గ సభ్యుడు పి.వి.రమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల మరియు పింఛనుదారుల సమస్యలపై సవివరంగా చర్చించి రిప్రజెంటేషన్ సబ్మిట్ చేశారు. కలెక్టర్ అన్ని విషయాలను తెలుసుకొని కచ్చితంగా తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్

రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ను పాటించాలి
కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం ఎం.ఎల్.సి ఎన్నిక కోసం ఈ నెల 29న షెడ్యూల్ వెలువడినందున ఆ రోజు నుంచే ఎన్నికల కోడ్ అమలులోనికి వచ్చిందని కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు.ఈ ఎన్నిక కోసం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని, విశాఖపట్నం శ్రీకాకుళం, విజయనగరం మన్యం, అనకాపల్లి, ఏ.ఎస్.ఆర్ జిల్లాల డి.ఆర్.ఓలు సహాయ రిటర్నింగ్ అధికారులుగా ఉంటారని తెలిపారు. ఫిబ్రవరి 3న విశాఖపట్నం జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేస్తారని , నామినేషన్ల స్వీకరణకు ఫిబ్రవరి 10 వ తేదీ ఆఖరు తేదీయని, 11 న స్క్రూటినీ, 13 న ఉపసంహరణ కు అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరి 27 న ఎన్నిక ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు జరుగుతుందని ఓట్ల లెక్కింపు మార్చ్ 3న ఉంటుందని, మార్చి 8 లోపల ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసారు. జిల్లాలో 29 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ప్రతి మండలంలో ఒక పోలింగ్ కేంద్రం ఉందని, విజయనగరం లో 3 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో 4937 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వారిలో 3100 మంది పురుషులు కాగా 1837 మంది మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎం.ఎల్.సి ఎన్నిక పై శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేసి కలెక్టర్ పలు అంశాలను వివరించారు. ఎన్నికల కోడ్ సాధారణ ఎన్నికలకు ఉన్నట్లే ఉంటుందని, పొలిటికల్ ప్రతినిధుల అధికారిక కార్యక్రమాలు ఉండకూడదని, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయకూడదని, పొలిటికల్ పోస్టర్లు, ఫ్లెక్సీలు తొలగించాలని తెలిపారు. మోడల్ కోడ్ అమలు కోసం 27 ఎం.సి.సి బృందాలు, 27 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పని చేస్తాయని తెలిపారు. జిల్లా పరిషత్ సి.ఈ.ఓ ఎం.సి.సి నోడల్ అధికరికా వ్యవహరిస్తారని తెలిపారు. నామినేషన్ వేయునపుడు అభ్యర్ధితో పాటు మరో నలుగురు వ్యక్తులు హాజరు కావచ్చునని స్పష్టం తెలిపారు. అలాగే రిటర్నింగ్ అధికరికి 100 మీటర్ల దూరంలో మూడు వాహనాలను అనుమతిస్తారని తెలిపారు. నామినేషన్లను ఫిబ్రవరి 3 నుండి 10వ తేదీ వరకు పని దినాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్‌ను దృష్టి పెట్టుకొని వ్యవహరించాలని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఆర్.డి.ఓ కీర్తి, ఆంఆద్మీ, బహుజన్ సమాజ్, భారతీయ జనతా పార్టీ, సి.పి.ఐ, కాంగ్రెస్, తెలుగుదేశం, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలి : జాయింట్ డైరెక్టర్ చిన్నయ్య

విశాలాంధ్ర-చీపురుపల్లి : ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రతి ఒక్క రైతు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఆర్.చిన్నయ్య అన్నారు. శుక్రవారం చీపురుపల్లి మండలం రావివలసలో జరిగిన ఉచిత పశు వైద్యశిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంలో వైద్య శిబిరంలో పశువులకు అందజేస్తున్న వైద్య సేవలు పైన ఆయన ఆరా తీశారు. అదేవిధంగా పశువుల రోగా నిరోధానికి సంబంధించిన మందులను కూడా ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో మంజూరు చేస్తున్న పథకాలను ప్రతి ఒక రైతు సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమను అభివృద్ధి పరుచుకోవాలని ఆయన కోరారు. పాడి పరిశ్రమ అభివృద్ధి ద్వారా ప్రతి ఒక్క రైతు ఆర్థిక లాభాలను కూడా పొందగలరన్నారు. పశువులకు అందుబాటులో అనేక రకాల వైద్య సేవలు ప్రస్తుతం రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. పశువులకు ఎటువంటి వ్యాధులు సోకిన సమీప వైద్యశాలలో చికిత్సలు నిర్వహించాలని అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉంచామని ఆయన వివరించారు. ఈసందర్భంగా ఈనెల 20 నుండి చీపురుపల్లి మండలంలో నిర్వహించిన 19 ఉచిత పశువైద్య శిబిరాలు ద్వారా 1066 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 67 పశువులకు గర్భ కోసం వ్యాధుల తనిఖీలు నిర్వహించమన్నారు. 9693 పెద్ద పశువులకు నట్టల నివారణ మందులు అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పదకొండు వందల ఎనభై ఎనిమిది దూడలకు, 18428 గొర్రెలకు మేకలకు, 7వేల మేకలకు నట్టల నివారణ మందులతో పాటు 3600 కోళ్లకు టీకాలు అందజేయడం జరిగిందన్నారు. చీపురుపల్లి మండలంలో 11 రోజులు పాటు నిర్వహించిన వైద్య శిబిరాల ద్వారా 94 మంది రైతులు శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశువులకు వైద్యాలను చేయించుకున్నారన్నారు. గ్రామాలవారీగా పశువైద్య శిబిరాలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలను అందజేస్తూ పనిచేస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఉపసంచాలకులు డాక్టర్ ఎం.దామోదర్‌రావు, స్థానిక పశువైద్య శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్ శారద వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆతవ రోడ్డు వేసే వరకూ ఆందోళన ఉధృతం చేస్తాం

రాళ్ల రోడ్డుపై మోకాళ్ళపై కూర్చొని గ్రామస్తుల నిరసన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని ఆతవ రహదారిని అభివృద్ధి చేయాలని కోరుతూ గత ఐదు రోజులుగా సోంపురం ఆనందపురం ఆర్ అండ్ బి రహదారికి ఆనుకొని ఆతవ జంక్షన్లో గ్రామస్తులు ధర్నా చేపట్టారు. శుక్రవారం గ్రామస్తులు చేపట్టిన ఈ ధర్నా వినూతన రీతిలో మోకాళ్ళపై రోడ్డుకు అడ్డంగా కూర్చుని నిరసన తెలియజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం జిల్లా నాయకులు చల్లా జగన్, మండల మాల మహానాడు అధ్యక్షుడు దేభార్క్ కిరణ్,పలు ప్రజా సంఘాల నాయకులు తమ మద్దతు ప్రకటించి రోడ్డు నిర్మాణం చేపట్టే వరకు ధర్నా విరమించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా బహుజన ఉద్యమకారుడు గ్రామానికి చెందిన ఆతవ ఉదయభాస్కర్ మాట్లాడుతూ ఆటో గ్రామానికి తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టే వరకు ధర్నా విరమించేది లేదన్నారు.ఆతవ రోడ్డు పనులు తక్షణమే చేపట్టిన వరకు ధర్నా విరమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కెర్రి దేముడు, మాజీ సర్పంచ్ బోని నాగరాజు, దవ్వు అప్పలరాజు, చప్ప సూకరాజు గ్రామం మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలపై ప్రత్యేక దృష్టి

- విద్యార్థులపట్ల నిర్లక్ష్యంవహిస్తే ఉపేక్షించేది లేదు
- సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ ఏ రామారావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కేజీబీవీ లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై ఉపేక్షించేది లేదని సమగ్ర శిక్ష ఏపీసి డాక్టర్ ఏ.రామారావు అన్నారు.ఏపీసీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయన శుక్రవారం కార్యాలయంలో మాట్లాడుతూ ఇప్పటివరకు తను పార్వతీపురం ఉద్యాన కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గతంలో ఉన్న సర్వ శిక్ష అభియాన్, ప్రస్తుతం ఉన్న సమగ్ర శిక్ష లపై పూర్తి అవగాహన ఉందన్నారు. చదువుకునేందుకు కనీస స్తోమత లేనటువంటి విద్యార్థుల కోసం ఎన్నో మౌలిక వసతులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ఈ విద్యార్థులకు ఎంతైనా న్యాయం చేయాల్సిన అవసరం సిబ్బందిపై ఉందన్నారు. రానున్న పబ్లిక్ పరీక్షల్లో వీరికి పూర్తిస్థాయిలో న్యాయం చేసేందుకు ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తన పరిధిలో ఉన్న అన్ని కేజీబీవీ లతోపాటు అన్ని పాఠశాలల్లో కూడా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో పూర్తిస్థాయి ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయులు ఇప్పటి నుండే ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే బాధ్యత సిబ్బంది అందరికీ ఉందన్నారు. ఉద్యోగుల పట్ల సమస్యలు ఉత్పన్నమైతే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకు వెళ్లామన్నారు.

సచివాలయ ఉద్యోగులకు అటెండెన్స్ తప్పనిసరి : ఎంపీడీఓ

విశాలాంధ్ర-రాజాం : గ్రామ సచివాలయాల ఉద్యోగులు తప్పనిసరిగా ప్రతీరోజూ ఉ దయం, సాయంత్రం వేళల్లో అటెండెన్స్ వేయాలని ఎంపిడిఓ వావిలపల్లి. శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం మండలంలోని ఆగూరు, దోసరి గడిముడిదాం సచివాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు అంశాలపై దిశా, నిర్దేశం చేసారు. ప్రతీ ఒక్కరు వేళకు విధులకు హాజరవ్వాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో అటెండెన్స్ వేయాల్సిందేనని స్పష్టం చేసారు. ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాల అమలుపై సమీక్ష జరిపారు.

ఈపడాదీ పాత కమిటీ ఆధ్వర్యంలోనే ఎల్లారమ్మ ఉత్సవాలు

ఎన్నికల కోడ్ రావడంతో నూతన కమిటీ నియామకాలకు బ్రేక్

విశాలాంధ్ర-జామి: ఉత్తరాంధ్రలోనే ఎంతో పేరు ప్రఖ్యాతులు కలిగిన జామి శ్రీఎల్లారమ్మ అమ్మవారి జాతర మార్చినెల మొదటి వారంలో జరగనున్ననేపథ్యంలో ఈపేడాది ఉత్సవాలను ఎవరు నిర్వహిస్తారనేది చర్చానీయాంశంగా మారింది. ప్రస్తుతం వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన పాతకమిటీ కొనసాగుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నూతన కమిటీ ఏర్పాటుకు అవకాశం కలిగింది. పాతకమిటీని రద్దు చేసి కొత్త కమిటీని ప్రభుత్వం నియమించాల్సి ఉంది. స్థానికంగా నూతన కమిటీని స్థానిక కూటమి నేతలు ఇప్పటికే ఖరారు చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారికి జాబితాను అందజేసారు. ఇది కాస్తా రాష్ట్ర స్థాయికి వెళ్ళింది. కమిటీని ప్రకటించే సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కూసింది. దీంతో కూటమి నేతల ఆశలు అడియాసలు అయ్యాయి. నూతన కమిటీని నియమించకపోతే గతంలో నియమించిన కమిటీయే ఈపేడాది ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటి వరకు జామి ఎల్లారమ్మ జాతరను వైసీపీ తరుపున పేరుకు కమిటీలను ఏర్పాటు చేసినా స్థానిక ఉపసర్పంచ్ అల్లుపద్మ, ఆమె భర్త అల్లు సత్యాజీలు నిర్వహిస్తున్నారు. అంతా తామై ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారు. ఈపేడాది కూటమి ప్రభుత్వం నుంచి జాతర చేస్తారని అంతా భావించారు. కానీ ఎన్నికలకోడ్ కారణంగా మరోసారి కూటమి సర్కార్ హయాంలో అల్లు పద్మ దంపతులు నిర్వహించే అవకాశం కలిగిందని స్థానిక ప్రజలు అంటున్నారు.

హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

- సూపర్ సిక్స్ పథకాలు అమలయ్యేది ఎప్పుడు?
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగంధర్

విశాలాంధ్ర-బొబ్బిలి : ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఇచ్చిన ఎన్నికల హామీలు అమలుచేయడంలో కూటమి ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం యుగంధర్ విమర్శించారు. శుక్రవారం పట్టణం కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో ఏఐవైఎఫ్ జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, మెగా డీఎస్సీ ఊసే లేదన్నారు. సుదీర్ఘ అనుభవం గల సీఎం చంద్రబాబు నిరుద్యోగ యువతకు మాట ఇచ్చి తప్పడం బాధాకరమన్నారు. యువగలం పాదయాత్ర సమయంలో నారా లోకేష్ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నట్లు చెప్పారని. మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసిన.... నిర్వహణలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. 20 లక్షల మందికి ఉద్యోగ కల్పన హామీ ఏమైందని..? ప్రశ్నించారు.మెగా డీఎస్సీ కోసం అభ్యర్థులు వేలాది రూపాయలు కోచింగ్ సెంటర్లకు కట్టవలసి వస్తుందిని అన్నారు. ఉద్యోగాలురావనే నిరాశతో యువతీ యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని. వారికిచ్చే 5వేల రూపాయలు జీతాన్ని 10 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన పెద్దమనిషి వాలంటీర్లు అందరినీ రోడ్డును పడేశారని ఆరోపించారు అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించి అన్ని ప్రాంతాల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు. సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బీసపు సాయికిరణ్ యాదవ్. వైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి వాసు, కోట అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి : సీఐ అశోక్‌కుమార్

విశాలాంధ్ర-రాజాం : వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రాజాం పట్టణ సీఐ కె.అశోక్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరికి మించి ప్రయాణించకూడదన్నారు. వాహనాలపై ప్రయాణించే సమయంలో సెల్ఫోన్ డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్సు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే భారీ జరిమానాలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వాహన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

ట్రాక్టర్ పైనుండి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మెరకముడిదాం : గ్రామంలో బాలి గౌరి నాయుడు అను వ్యక్తి తన గ్రామంలోనే మంత్రి సత్యం గడ్డిని ట్రాక్టర్ లోడ్ చేయదానికి వెళ్ళగా మెరకముడిదాం గ్రామం రెవెన్యూ పరిధిలో గల బంధ పొలంలో ట్రాక్టర్ లోకి గడ్డిని ఎక్కించి కట్లు కడుతుండగా సోమలింగాపురం కి చెందిన డ్రైవర్ అయినా ఆబోతుల వెంకటరమణ అను వ్యక్తి ట్రాక్టర్ను ముందుకు నడపగా ఇంతలో ట్రాక్టర్ పై ఉన్నటువంటి బాలి గౌరి నాయుడు పైనున్న గడ్డి మీద నుంచి కిందకు జారిపడిపోయాడు.దీనివలన గౌరీనాయుడు యొక్క తల కి దెబ్బ తగిలి మరణించును .దీనిపై బుదరాయవలస ఎస్సై జె.లోకేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశాలాంధ్ర
విజయనగరం
పేజి : 2
శనివారం 1, ఫిబ్రవరి 2025

మామిడి రైతులకు సస్యరక్షణ మెళకువలు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో ఉన్న గరుగుబిల్లి శాతం వలస జీడి మామిడి మరియు మామిడి రైతులకు సస్యరక్షణలో పాటించాల్సిన మెలకువలు పై ఒక్కరోజు పాటు శిక్షణ కార్యక్రమం చీపురుపల్లి ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో జరిగింది. మామిడి పూత దశ అత్యంత కీలకమని, ప్రస్తుతం మంచు కూడా దట్టంగా ఉండటంతో మందులు పిచికారి చేయాల్సిందిగా సూచించారు. ఒక కేజీన్నర థ యో మిథాక్సమ్, ఇమామేక్టిన్ బెంజోమేట్ ఒక లీటరు, 6 కేజీల ట్రాక్టర్ ట్యాంక్ లో నీటిని కలిపి పిచికారి చేస్తే పూత దశలో పింజ నిలదొక్కుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి జమదగ్ని, గరుగుబిల్లి శాతం వలస రైతు సంఘాలు, జీడి మామిడి, మామిడి రైతులు పాల్గొన్నారు.

మీ పాలనలో పెట్టిన బకాయిలు చెప్పడానికా ఫీజు పోరు

- తెలుగు యువత విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాగిరి పైడిరాజు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : మీ పాలనలో పెట్టిన బకాయిలు చెప్పడానికా ఫీజు పోరు అని తెలుగుయువత విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాగిరి పైడిరాజు అన్నారు. విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో తెలుగుయువత నాయకులు శుక్రవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అయిదేళ్ళు ఫీజులు సక్రమంగా ఇవ్వకుండా అనేక రకాలుగా విద్యార్థులను ఇబ్బంది పెట్టిన జగన్ రెడ్డి ప్రభుత్వం, నేడు ఫీజు పోరు అని కార్యక్రమం చేస్తుండటం హాస్యాస్పదం అన్నారు. ఫీజు పోరు కార్యక్రమం ప్రకటన విడుదల సమయంలో జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ వలనే విద్యార్థులకు చదువు, ఉద్యోగాల భిక్ష దారుణం అని అన్నారు. విద్యార్థులు , ఉద్యోగులు బిచ్చగాళ్ల తో పోల్చడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వం గతంలో ఉన్న ఫీజు రీఇంబర్స్మెంట్ విధానాన్ని మాత్రమే విద్యా దీవెన గా మార్చారు తప్ప చేసిందేమీ లేదని అన్నారు. 2014-19 వరకు 16 లక్షల మంది విద్యార్థులకు తెలుగుదేశం ప్రభుత్వం ఫీజు రీఇంబర్స్మెంట్ ఇస్తే జగన్ రెడ్డి పాలనలో కేవలం 9 లక్షల మందికే లబ్ధి చేకూర్చి 7 లక్షల మందిని వదిలేశారని అన్నారు. 2019 కు ముందు ప్రభుత్వమే ఫీజు కళాశాల లకు చెల్లించడం విద్యార్థుల పై ఎటువంటి ఒత్తిడి లేదని, జగన్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రుల అకౌంట్‌కి డబ్బులు అని మార్చడం, అవి సకాలంలో ఇవ్వకపోవడం వలన విద్యార్థులను కళాశాల నుండి ఇంటికి పంపే పరిస్థితి, పరీక్షలు వ్రాయడానికి కి కూడా అనుమతి ఇవ్వని పరిస్థితి గత ప్రభుత్వంలో ఏర్పడిందని అన్నారు. వైయస్సార్సీపీ చేపట్టనున్న ఫీజు పోరులో విదార్థులకు ఎగ్గొట్టిన నాలుగు విడతల ఫీజుతో పాటు, జగన్ రెడ్డి పెట్టిన బకాయిలు ఫీజు రీఇంబర్స్మెంట్ కి 2832 కోట్లు, వసతి దీవెన కి 989 కోట్లు, పీజీ ఫీజు రీఇంబర్స్మెంట్ కి 450 కోట్లు మొత్తంగా 4221 కోట్లు కోసం చెప్పాలని అన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్ల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసిందనీ, వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకున్నదనీ అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు పైడిరాజు, మీడియా కార్యదర్శి బమ్మిడి లక్ష్మణ పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

బొబ్బిలి రూరల్ సిఐ నారాయణరావు

విశాలాంధ్ర-బాడంగి : విద్యార్థులు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని బొబ్బిలి రూరల్ సిఐ కె. నారాయణరావు అన్నారు. మండలం కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సంకల్పం ప్రోగ్రాంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. డ్రగ్స్ వినియోగం వలన జరిగే చెడు ప్రభావాలు అధికంగా ఉన్నాయన్నారు. ప్రజలు వీటిని బారిన పడకుండా ఉండేందుకు గ్రామాల్లో యువత వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. మహిళలపై లైంగిక దాడులు జరగకుండా ఉండేందుకు పోలీసు వ్యవస్థ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మహిళలను బాధించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చదువుపై శ్రద్ధ చూపాలని విద్యార్థులు సూచించారు. పాఠశాల దశ నుంచి విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కామేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు తో పటు పలువురు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బుధరాయవలసలో పారిశుద్ధ్యం పనులు జోరుగా కొనసాగింపు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో బుధ రాయవలస బిసి కాలనీలో స్థానిక సర్పంచ్ సారికి తమ్మి నాయుడు ఆధ్వర్యంలో ముమ్మరంగా కాలువ పూడికతీతల పనులు జరుగుతున్నాయి. కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిస్తుండడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పశువుల రవాణదారులపై రౌడీ షీట్లు నమోదు చేయాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పెదమానాపురం పశువుల సంత నుండి పశువులను అక్రమ రవాణా చేస్తున్న కసాయి వారిపై రౌడీషీట్లు నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేదారిశెట్టి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పెదమానాపురం పశువుల సంత అక్రమాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్ట్ ఆదేశాలు, జివో నెం 23 విరుద్ధంగా దత్తిరాజేరు మండలం పెదమానాపురం పశువుల సంత ప్రతిరోజు నిర్వహిస్తూ రాత్రి పగలు తేడా లేకుండా దూడలను, ఆవులను, పాలిచ్చే గేదెలను లారీలలో, వ్యాన్లలో కుక్కి హింసాత్మకంగా అక్రమ రవాణా చేస్తున్న, ఎటువంటి కేసులు నమోదు చేయడం లేదని పనికివచ్చే పశువులను చంపడానికి తీసుకువెళున్న అక్రమ రవాణాదారులపై రౌడీషీట్లు నమోదు చేయాలని కోరుతూ ఈ ఫిర్యాదు చేసియున్నాము. ఈ కార్యమంలో గో సంరక్షణ సమాఖ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు చోళ్ళ రాజకుమారి, జిల్లా మహిళా కార్యదర్శి వేమల యమున పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశ్రీశ్రీ పరదేశిమామ తీర్థమహోత్సవం

- హాజరైన ఎమ్మెల్యే కోళ్ళ దంపతులు
- ఆకట్టుకున్న డ్యాన్స్ బేబీ డ్యాన్స్
- ఉత్సాహంగా సాగిన ఎడ్ల పరుగు ప్రదర్శన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వావిలపాడు గ్రామంలో వేంచేసియున్న గ్రామ ప్రజల ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీపరదేశిమాంబ తీర్థ మహోత్సవం గురు శుక్రవారాల్లో టిడిపి జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గురు,శుక్రవారాలు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం వరకు అమ్మవారికి వసుపు కుంకుమలతో పాటు దీవ,దూప నైవేద్యాలతో అలాగే కానుకలతో మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి దంపతుల హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అలాగే మధ్యాహ్నం 3గంటల నుండి అమ్మవారి ఆలయం సమీపంలో టిడిపి నాయకులు గ్రామస్తులు ఏర్పాటుచేసిన ఎడ్ల పరుగు ప్రదర్శన ఉత్సాహంగా సాగడంతో తీర్థ మహోత్సవానికి విచ్చేసిన భక్తులను ఉల్లాసపరిచింది.ఈ ఎడ్ల పరుగు ప్రదర్శనలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.12లు కీర్తిశేషులు రెడ్డి కన్నమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాసు ఆర్థిక సహాయంతో రెండవ బహుమతి రూ.10 వేలు కీర్తిశేషులు రంది సురేష్ జ్ఞాపకార్థం వెంకన్న కుమారుడు నాయుడు ఆర్థిక సహాయంతో,3వ బహుమతి రూ.8 వేలు బండారు, ఈర్లే బ్రదర్స్, ఆర్థిక సహాయంతో నాలుగవ బహుమతి రూ.6 వేలు,వెన్నెల బ్రదర్స్ ఆర్థిక సహాయంతో, ఐదవ బహుమతి రూ.5వేలు పరవాడ రామనాయుడు ఆర్థిక సహాయంతో,ఆరవ బహుమతి రూ.4వేలు కీర్తిశేషులు వారాధి తాత జ్ఞాపకార్థం మనవడు గోలగాన రామకృష్ణ,ఆర్థిక సహాయంతో,7వ బహుమతి రూ.3వేలు,మిడతాడ వెంకటరావు ఆర్థిక సహాయంతో,8వ బహుమతి రూ.2వేలు కీర్తిశేషులు మండల అప్పలనాయుడు జ్ఞాపకార్థం కుమారుడు రామానాయుడు ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసినఈబహుమతులను శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి,రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాదుల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.అనంతరం రాత్రి 8 గంటలకు ఏర్పాటు చేసిన డ్యాన్స్ కార్యక్రమం చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన కూటమి నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు గోంప వెంకటరావు ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సుంకరి అప్పారావు, పార్లమెంట్ కమిటీ మెంబర్ జొన్నపల్లి సత్తిబాబు, టిడిపి నాయకులు గుంటపల్లి దేముదు నాయుడు,గండి గోవింద, వేచలపు ముత్యాల నాయుడు, సబ్బవరపు రమేష్, రెడ్డి శ్రీనివాసరావు,వారాధి శ్రీనివాస్, వెన్నెల కృష్ణ, జనసేన నాయకులు పెంటపల్లి బుజ్జి,జి దేవుళ్ళు, ఎల్ ఈశ్వర రావు, కూటమి నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అసంఘటనలు చోటు చేసుకోకుండా వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి ఆధ్వర్యంలో సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రత పాటించి స్వచ్ఛ బొబ్బిలి కోసం సహకరించాలి

ముున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రత పాటించి స్వచ్ఛ బొబ్బిలి కోసం పారిశుధ్య కార్మికులకు తడి చెత్త పొడి చెత్త వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి పట్టణం లో క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఈశ్వర గుప్త, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మెయిన్ రోడ్డు, మార్కెట్, కంచర వీధి ఏరియాలలో మున్సిపల్ కమిషనర్ లాలం పర్యటించారు.ఉదయం మస్తరు కార్యాలయానికి హాజరై పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు. సచివాలయాల పారిశుధ్య కార్యదర్శులతో సమావేశమై డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు బకాయి లేకుండా పూర్తిగా వసూలు చేయాలని ఆదేశించారు. తదుపరి మెయిన్ రోడ్ ఏరియాలో రోడ్ల పైన చెత్తలు వేయకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి ఆదేశించారు, మార్కెట్ ఏరియాలో పైప్ లైన్ మరమ్మత్తును త్వరితగతిన పూర్తి చేయించాలని మున్సిపల్ అసిస్టెంట్ నియర్ వారికి ఆదేశించారు, మార్కెట్ ఏరియాలో కాలువలలో పూడిక తొలగించాలని ఆదేశించారు, మార్కెట్ ప్రాంతం రద్దీగా ఉండే ప్రదేశం కావున ఏడు గంటల లోపే పారిశుధ్య పనులు పూర్తయ్యేలా చూసుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్ మురళి కి తెలియజేశారు. కంచర వీధిలో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు.

వసతి గృహం విద్యార్థులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తెర్లాం : మండల కేంద్రంలో శుక్రవారం ఎస్సి సంక్షేమ శాఖా వసతి గృహంలో 10వ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు హాస్టల్ వార్డెన్ అప్పన్న అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి డిడీ రామానందం హాజరు అయ్యారు. విద్యార్థులకు 10వ తరగతి ఫలితాలులో ఫస్ట్ క్లాస్‌లో పాస్ అవ్వాలంటే విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి, ఎవరు మనకన్నా తెలివయిన వారు అనే ఆలోచన జ్ఞానంతో చదివినట్లు అయితే 10 వ తరగతి ఫలితాలు లో ఫస్ట్ క్లాస్‌లో పాస్ అవ్వచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ ఈ సంవత్సరం లో మొత్తం పిల్లలు అందరికీ ఇంగ్లీషు గ్రామర్ బుక్స్, టవల్స్, స్పోర్ట్స్ మెటీరియల్, హాస్టల్ కు కావలసిన అన్ని వస్తువులు, వంట పాత్రలు, గ్రైండర్లు అన్ని త్వరలో సప్లై చేస్తామని తెలిపారు. పిల్లలకు ట్రంక్ బాక్సులు, బెడ్ షీట్స్, పదవతరగతి పిల్లలకు అల్ ఇన్ వన్ లు పంపిణీ చెయ్యడం జరుగుతుంది అని తెలిపారు.జిల్లాలో పి ఎం అజయ్‌లో 6 హాస్టల్‌లకు విజయనగరంలో 2, గజపతినగరం 1, తెర్లాం 1, బొబ్బిలి1, రాంబద్రపురం 1 హాస్టల్ లకు 18 కోట్లు మంజూరు అయ్యాయి అని ఇంకా వర్క్ స్టార్ట్ చేస్తామని తెలిపారు.జిల్లా హాస్టల్ మరమత్తులు కోసం 4 కోట్ల 20 లక్షలు మంజూరు అయ్యింది అని అందులో భాగం గా తెర్లాం హాస్టల్ కు 23 లక్షలు , పెరుమలి హాస్టల్ కు 23 లక్షలు మంజూరు చేశామని తెలిపారు.పదవతరగతి పిల్లలకు స్టేషనరీ కూడా ఏర్పాటు చేస్తున్నామని అలాగే పదవతరగతి పిల్లలకు వీక్లీ టెస్ట్‌లు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. పదవ తరగతి పిల్లలు జిల్లాలో 112 మంది విద్యార్థులు ఉన్నారు అని, విద్యార్థుల కోసం మెరుగయిన సదుపాయాలు నిర్వహిస్తామని, ప్రైవేట్ రంగానికి దీటుగా హాస్టల్‌లో చదివిన విద్యార్థులను తీర్చిదిద్దడమే మా భాధ్యత అని బి.రామానందం ప్రెస్ మీట్లో తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుమాలి, రామబద్రపురం, తెర్లాం, బొబ్బిలి హాస్టల్ లో వార్డెన్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై సెక్రటరీలు, వీఆర్వోలకు అవగాహన

విశాలాంధ్ర-తెర్లాం : తెర్లాం మండల కేంద్రంలో ఎండీఓ అర్.రాంబాబు అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం సెక్రటరీ, విఆర్వోలతో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమంత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ సెక్రటరీలు, విఆర్వోలు మీమీ గ్రామాల్లో ఎన్నికల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి గ్రామంలో రాజకీయ వ్యక్తులు బ్యానర్‌లు కానీ, పెద్దపెద్ద కటవుట్‌లు కానీ ఎక్కడ ఉన్నా తొలగించి చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే ఎమ్మెల్సీ పోటీ చేసిన అభ్యర్థుల కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో కానీ, పాఠశాలల్లో కానీ, ప్రభుత్వానికి సంబంధించిన ఏభవనాల్లో కానీ రాజకీయ ప్రచారాలు కానీ, మీటింగ్‌లు కానీ నిర్వహించకూడదన్నారు. ఒకవేళ తెలియక నిర్వహించిన గ్రామ కార్యదర్శులు, విఆర్వోలు వెళ్లి వెంటనే ఈకార్యక్రమాలు చెయ్యకూడదని వివరించాలని అలా చెప్పినప్పటికీ చేస్తే ఎన్నిక నిబంధనల ప్రకారం కేసులు నమోదు అవుతాయని రాజకీయ నాయకులకు మీరు వివరించాలన్నారు. అలాగే గవర్నమెంట్ ఉద్యోగస్తులు ఎన్నికల ప్రచారంలో పాల్గోకూడదన్నారు. ఒకవేళ పాల్గొన్నట్లు అయితే ఫోటోల్లో కానీ, వీడియల్లో కానీ చట్టప్రకారం కనపడకూడదన్నారు. అలా కనిపించినట్లు అయితే ఎన్నికల అధికారి దృష్టిలో పెట్టీ పూర్తిగా మీ ఉద్యోగాలు పోయి రోడ్లు పాలు అయిపోయే ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం. ఎస్ హరినద ప్రసాద్‌కు ఎన్నికల సంఘం ఎన్నికల అధికారిగా ఈ మూడు జిల్లాలు భాధ్యత అప్పచెప్పిందన్నారు. ఈ ఎన్నికలు అయినంత వరకు మన మండలంలో ఎన్నికల కోడ్ ను ఉల్లంగించకుండ గ్రామాల్లో రాజకీయ ప్రలోభాల్లో తలదూర్చకుండ జాగ్రత్తలు తీసుకోవాలి తహసీల్దార్ హేమంత్ కుమార్ తెలిపారు.

108 సిబ్బంది ప్రత్యేక శిక్షణ ఇస్తున్న అలబిల్లి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం జిల్లా రాజాం ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో 108 అంబులెన్సులో పనిచేసే మెడికల్ టెక్నీషియన్‌లకు రిఫ్రెషర్ తరగతులు ఓజెటీ అలుబిల్లి శ్రీనివాసరావు నిర్వహించారు. జిల్లా మేనేజర్ నజిర్ హుస్సేన్ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం ఆపస్మరక స్థితిలో వున్నవారికి సీపీర్ చేసి ప్రాణాయామా ప్రాణ రక్షణ ఎలా చేయడం,మానవ అంతర నిర్మాణ వ్యవస్థలు పని తీరులు మొదలగు అంశాలపై అవగహన కల్గించారు. ఈ ప్రోగామ్‌లో విజయనగరం, రాజాం/బొబ్బిలి డివిజన్‌ల ఓయీలు సాయి సణ్ముఖరావు, ఉపేంద్ర తదితరులు, గత 3రోజులుగా జరిగిన శిక్షణ తరగతులకు 42 సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి 15 రోజులకు గ్రామ స్థాయి బాలల పరిరక్షణా కమిటీ సమావేశాలు

- బాల్య వివాహాల ఆలోచనే రాకుండా చేయాలి
- డ్రాప్ అవుట్, కర్మాగారాల్లో పని చేస్తున్న బాలికలను గుర్తించాలి
- కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మిషన్ వాత్సల్య కార్యక్రమం క్రింద బాలల సంక్షేమం, పరిరక్షణ కోసం గ్రామ స్థాయిలో సర్పంచ్ ఆధ్వర్యం లో కమిటీ ని ఏర్పాటు చేసి ప్రతి 15 రోజులకు ఒక సారి సమావేశం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. శుక్రవారం జిల్లా స్థాయి బాలల పరిరక్షణ కమిటీ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయి కమిటీ లో మహిళా పోలీస్ కన్వీనర్ గా ఉంటారని, పంచాయతీ సభ్యులు, ఉపాధ్యాయులు, ఎన్.జి.ఓలు, ఆరోగ్య వర్కర్స్ తదితరులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. గ్రామ స్థాయి సమావేశాల్లో అనాథ పిల్లల్ని, స్కూల్ డ్రాప్ ఔట్స్ ను, గుర్తించాలన్నారు. బాల్య వివాహాలు, ట్రాఫికింగ్, దోపిడీ తదితర అంశాలపై చర్చించాలని అన్నారు. బాలల హక్కుల సంరక్షణపై అవగాహనా సదస్సులు నిర్వహించాలని, నైపుణ్య శిక్షణలు, కెరీర్ కౌన్సిలింగ్ తదితర కార్యక్రమాలను నిర్వహించి పునరావాసం కల్పించాలని తెలిపారు. గ్రామ స్థాయి లో నిర్వహించిన కమిటీలో చర్చించిన అంశాలను జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో పరిష్కారం లభించని వాటికీ జిల్లా స్థాయిలో చర్చించి తగు పరిష్కారం చూపించడం జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రతి నెల కమిటీ సమావేశం జరుగుతుందని, అదే విధంగా మండల స్థాయి, మున్సిపల్ స్థాయి సమావేశాలలో కూడా బాలల హక్కుల పై చర్చ జరగాలని అన్నారు. గ్రామ స్థాయిలో బాల్య వివాహాలపై చర్చ జరగాలని, బాల్య వివాహాలు చేయాలనే ఆలోచనే తల్లి దండ్రులకు రాకుండా చేయాలనీ, బాల్య వివాహాల చట్టం పై అవగాహన కలిగించి చట్టంలో ఉన్న శిక్షల పై కూడా తెలిసేలా చర్చించాలని తెలిపారు. బాలల ఆరోగ్యంపై పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించాలని, మానసిక పరిస్థితులను కూడా తనిఖీచేసి కౌన్సిలింగ్ నిర్వహించాలని డి.ఈ.ఓ కు తెలిపారు. అలాగే కర్మాగారాల్లో, హెూటల్స్‌లో పని చేసే బాలికలను గుర్తించాలని లేబర్ కమీషనర్‌కు సూచించారు. ఈ సమావేశంలో ఐ.సి.డి.ఎస్ పి.డి రుక్షానా బేగం, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రాజ్యలక్ష్మి, డి.ఈ.ఓ మాణిక్యంనాయుడు, మున్సిపల్ కమీషనర్ నల్లనయ్య, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, డి.సి.పి.ఓ లక్ష్మి, డి.ఎస్.పి., తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో పారదర్శకంగా, సమకాలీనంగా ఉండండి

రీసర్వే గ్రామాల్లో ఖచ్చితత్వం లేకపోవడంతో రెవెన్యూ సిబ్బందిని మందలించిన ఆర్డీవో సత్యవాణి

విశాలాంధ్ర-మెరకముడిదాం : రైతులతో స్నేహపూర్వకంగా ఉంటూ, భూమి సాగు చేస్తున్న వాస్తవ యజమానిని గుర్తించి, ముఖ్యంగా రీ సర్వే గ్రామాల్లో ఖచ్చితమైన రికార్డు నమోదు చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆర్డీవో సత్యవాణి సూచించారు. మండలంలో శుక్రవారం రెవిన్యూ తహసిల్దార్, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్తిస్థాయి రెవిన్యూ సిబ్బంది ఉన్నప్పటికీ రీ సర్వే గ్రామాలకు సంబంధించి అప్డేట్ గా రెవెన్యూ సిబ్బంది ఉండకపోవడం, కచ్చితంగా లేకపోవడం తో సిబ్బందిపై ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. రీ సర్వే గ్రామాల విషయం పై సీఎం ఆఫీసు నుంచి రైతులకు ఫోన్ చేసి ఎంతవరకు మీ పనులు చేశారని రైతులను అడుగు తెలుసుకుంటారు. కావున యొక్క అప్డేట్ ఆన్లైన్లో పారదర్శకంగా, నిబద్ధతగా ఉండాలని జాయింట్ కలెక్టర్ నిశితంగా పరిశీలిస్తున్నారని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అదేవిధంగా ఇటీవల నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన వినతులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సాయిబాబానాయుడు

విశాలాంధ్ర-రాజాం : విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలుసుకున్న తూర్పు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన మక్కా సాయిబాబు నాయుడు కాపుల ఐక్యత కు అందరం కృషి చెయ్యాలని, మీ లాంటి పెద్దలు సహాయ సహకారం. అందించాలని సాయిబాబానాయుడు కోరగా అందుకు ఆయన స్పందిస్తూ కాపులు సమస్యలు గురించి కాపు ఐక్యత గురించి నేను దేనికైనా సిద్ధంగా ఉంటానికి అందుకు అందరం ముందుకు కలిసి వెళ్ళాలని అందరం కష్టపడిపని చేయాలన్నారు. అనంతరం తూర్పు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కా సాయిబాబు నాయుడుని సత్కారిస్తూ కాపుజాతిని ఒక తాటి మీదకు తీసుకు రావాలి ఆయన అన్నారు.

లొట్లపల్లిలో జంతు సంక్షేమ పక్షోత్సవాలు

విశాలాంధ్ర-జామి: మండలంలోని లొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమ పక్షోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ముందుగా ఈకార్యక్రమాం ముఖ్య ఉద్దేశాలను స్థానిక పశువైద్యాధికారి నరేష్‌కుమార్ విద్యార్థులకు వివరించారు. జంతుసంక్షేమం, జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎంఇవో జె. జయశ్రీ మాట్లాడుతూ జంతువులను హింసించడం సరికాదని, పశువులను గాయపర్చరాదని సూచించారు. అలాగే ఎక్కువ బరువులను లాగించడం, ముసలి పశువులతో పనులు చేయించడం చేయరాదని అన్నారు. జంతు సంక్షేమం పట్ల రాజ్యాంగంలో ఆర్టికల్ 51ఎ(జి)లో వివరాలను అయపొందుపర్చారన్నారు. ఈకార్యక్రమంలో లొట్లపల్లి హైస్కూల్ హెచ్ఎం కె.అరుణకుమారి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసారు. అలాగే మండల కేంద్రమైన జామిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జామి పశువైద్యాధికారి డా. అవనాపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా సదస్సును నిర్వహించి, వ్యాసరచన పోటీలను నిర్వహించారు.

కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలో ఉన్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జామి మండల ఆర్యవైశ్యసంఘం ఆహ్వానం మేరకు జామి వచ్చిన ఆమెకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కాపుగంటి రంజిత్, కులపెద్దలు కాపుగంటి కృష్ణారావు, విన్నకోటనానాజీ, పసుమర్తి శ్రీనివాస్, ఇందుపూరి సుబ్బరాజు, వాకచర్ల భాస్కరరావు, ప్రకాషరావు, వెంకటేష్, మోహన్, ప్రసాద్ తదితరులు ఘనస్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, బ్యాండుమేళాలతో ఎమ్మెల్యేను ఆలయంలోనికి తీసుకువచ్చి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రజలంతా చల్లగా ఉండేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కె.విజయ్‌కుమార్, మండల పార్టీ ప్రధానకార్యదర్శి వర్రిరమణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఉద్యోగానికే విరమణ... వృత్తికి కాదు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో కెల్లా అత్యుత్తమమైన వృత్తి అని ఈ వృత్తిలో ఉద్యోగానికే విరమణ గాని వృత్తికి విరమణ కాదని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం బి ఉమామహేశ్వరరావు తెలిపారు శుక్రవారం నాడు ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(హైస్కూల్ ప్లస్) లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వేమన ఈశ్వర సత్యనారాయణ దంపతులను పాఠశాల ఆవరణలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేమన ఈశ్వర సత్యనారాయణ ను దుశాలువాతో సత్కరించి, సన్మాన పత్రం, జ్ఞాపిక ను విద్యార్థుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వేమన ఈశ్వర సత్యనారాయణ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, మిత్రులు, పూర్వ విద్యార్థులు వేదమంత్రోచ్చరణతో పూలు జల్లుతూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కోట మండల విద్యాశాఖ అధికారులు శ్రీ బి నర్సింగరావు, శ్రీమతి పాదం గణపతి లక్ష్మి, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయులలో రామవరం హెచ్ఎం శ్రీమతి ఎమ్ యశోద, కొండకారకం హెచ్ఎం శ్రీమతి బీ లక్ష్మి, అక్కివరం హెచ్ఎం శ్రీ వైద్రశ్రీరామ్, మరియు పోరాం హెచ్ఎం శ్రీ కే. సన్యాసినాయుడు, మరియు కాపుశంభాం హెచ్ఎం శ్రీ డి రాము, మెరకముడిదాం హెచ్ఎం కె యల్లంనాయుడు, వసాది ఇంచార్జి హెచ్ఎం ఎం ప్రసాదరావు, తిమిడి ఇంచార్జి హెచ్ఎం శ్రీ బి సూర్య ప్రకాష్ వివిధ ఉపాధ్యాయ యూనియన్ల నాయకులు శ్రీ ఇందుకూరి అశోక్ రాజు, జే వి ఆర్ ఈశ్వరరావు, వై వెంకట్రావు మరియు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, గతంలో ధర్మవరం హైస్కూల్లో పని చేసిన ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు, శ్రీ వేమన ఈశ్వర సత్యనారాయణ కుటుంబ సభ్యులు, గ్రామసర్పంచ్ గాలి సన్యాసయ్య, పెద్దలు లగుడు తిరుపతి, కొట్టు బాబురావు మాస్టారు తదితరులు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వేమన ఈశ్వర సత్యనారాయణ దంపతులను ఘనంగా సత్కరించారు.

నేడు నైతికత పర్యావరణంపై రాత పరీక్ష

విశాలాంధ్ర-వేపాడ : ప్రస్తుతం సమాజంలో మానవుని జీవితంలో నైతికథ కోల్పోతుందని వాటి విలువలను పరిరక్షించి పెంపొందించేందుకు విద్యార్థులలో మానవుని నైతిక విలువలతో పాటు సమాజంలో పర్యావరణ పరిరక్షణపై రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వేపాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కిలపర్తి అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం 1వ తేదీన మానవుని నైతిక విలువలపై ప్రస్తుత సమాజంలో అనుసరించాల్సిన విధానాలపై విద్యార్థులకు రాతి పరీక్ష ఉంటుందన్నారు.అలాగే సోమవారం 3వ తేదీన పర్యావరణం పరిరక్షణ వలన మానవాళి మనుగడ పెంపొందించేందుకు రాత పరీక్ష ఉంటుందని కావున ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఈ రెండు పరీక్షలకు తప్పనిసరిగా హాజరు అవ్వాలని ఆయన కోరారు.

గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల

విశాలాంధ్ర-మునగపాక: ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన మునగపాక గౌరీ పరమేశ్వరులను శుక్రవారం రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర దర్శించుకుని ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మళ్ల సురేంద్రను జనసేన పార్టీ యువ నాయకులు,గ్రామ ఉప సర్పంచ్, గ్రామ ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పలనాయుడు మళ్ల సురేంద్రను ఘనంగా సత్కరించి, వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ పెంటకోట ఆదినారాయణ,ఉత్సవ కమిటీ సెక్రటరీ ఆడారి అప్పలనాయుడు,ఉత్సవ కమిటీ కోశాధికారి పొలిమేర కృష్ణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశు రామ్, యలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్,దాడి అప్పలనాయుడు, ఆడారి కన్నబాబు, సూరిశెట్టి అప్పలనాయుడు, ఈశ్వరరావు, కాశీ, పృధ్వి,వెలగా శివ, సతీష్, కాండ్రేకుల గణేష్,వేగి అప్పలనాయుడు, ఆడారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ ద్వారా బ్యాంకింగ్ కార్యకలాపాలు పెరగాలి

పెద్దఎత్తున ఖాతాదారులను ఆకర్షించాలి...

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం : భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా పాటిస్తూ జిల్లాలో ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయించామని కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖలను భాగస్వాములను చేస్తూ ప్రతి నెలా ఒక్కో అంశంపై కార్యక్రమాలు చేపట్టేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సహకార అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంవత్సరంలో భాగంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా బ్యాంకింగ్ కార్యకలాపాలను పెంచడంతోపాటు పెద్ద ఎత్తున ఖాతాదారులను చేర్పించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు తమ పరిధిలోని వివిధ పథకాల లబ్దిదారులను డిసిసిబి ఖాతాదారులుగా చేర్పించేలా ప్రోత్సహించాలన్నారు. డిసిసిబి ద్వారా కేవలం వ్యవసాయ రుణాలపైనే కాకుండా ప్రస్తుత సమాజ అవసరాలకు తగిన విధంగా విద్యా, హౌసింగ్ తదితర రుణాలు అందించడంపై దృష్టి సారించాలన్నారు. డిసిసిబి ప్రస్తుత స్థితిని బ్యాంకు సి.ఇ.ఓ. ఉమామహేశ్వరరావు వివరించారు. బ్యాంకుకు 65 ప్రాథమిక సహకార సంఘాలు, ఉమ్మడి జిల్లాలో 24 బ్రాంచిలు, 12 ఏ.టి.ఎం.లు, 3 మొబైల్ ఏ.టి.ఎం.లు వున్నట్టు తెలిపారు. బ్యాంకుకు రూ.350 కోట్లు డిపాజిట్లు వుండగా, రూ.1850 కోట్లు రుణాలుగా అందజేశామన్నారు. బ్యాంకు ద్వారా అందజేసిన రుణాల రికవరీపై కలెక్టర్ ఆరా తీశారు. పార్వతీపురం జిల్లా పరిధిలోని మూడు బ్రాంచిల ద్వారా రూ.60 కోట్ల మేరకు బకాయిలు వసూలు కావలసి వుందని డిసిసిబి సిఇఓ చెప్పారు. దీనిపై అక్కడి అధికారులతో మాట్లాడి రుణాలు రికవరీ జరిగేలా చర్యలు చేపట్టాలని డిసిసిబి పర్సన్ ఇన్ ఛార్జిగా వ్యవహరిస్తున్న జె.సి. సేతుమాధవన్‌కు కలెక్టర్ సూచించారు. జిల్లా సహకార అధికారి పి.రమేష్ సహకార సంవత్సరంలో భాగంగా ఏడాది పొడవునా ఒక్కో నెలలో చేపట్టనున్న కార్యక్రమాలు వివరించారు.

– ఫిబ్రవరిలో సహకార సంఘాల్లో సభ్యత్వ నమోదుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు చెప్పారు. ఫిబ్రవరి 17 నుంచి 28 వరకు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణపై సెమినార్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

– మార్చి నెలకు సంబంధించి రైతుల రుణ అవసరాలు తీర్చడంలో సహకార సంఘాల పాత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారని తెలిపారు.

– ఏప్రిల్ నెలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని సామాజిక అభివృద్ధిలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు

– మే నెలకు సంబంధించి సహకార ఉద్యోగుల పని సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు

– జూన్ నెలలో చేనేత సహకార సంఘాల పాత్రపై సెమినార్

– జూలైలో మత్స్యకార సహకార సంఘాల పాత్రపై సెమినార్

– ఆగష్టులో ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్‌పై జిల్లాస్థాయి వర్క్‌షాప్ నిర్వహిస్తారు

– సెప్టెంబరు నెలలో - సహకార సంఘాల వల్ల కలిగే ప్రయోజనాలను యువతలో అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించనున్నారు

– అక్టోబరులో డి.సి.ఎం.ఎస్.ల పాత్రపై జిల్లా స్థాయి వర్క్‌షాప్ నిర్వహిస్తారు

– నవంబరులో అర్బన్ బ్యాంకులు అందిస్తున్న సేవలు, ఎంప్లాయిస్ క్రెడిట్ సొసైటీల ద్వారా అందుతున్న సేవలపై సెమినార్ నిర్వహిస్తారు

– డిసెంబరులో సహకార సంఘాల మధ్య సహకారంపై వర్క్‌షాప్ నిర్వహించనున్నారు.

ఏడాది పొడవునా జరిగే ఈ కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిసిబి పర్సన్ ఇన్చార్జి, జె.సి. సేతుమాధవన్, డి.ఆర్.ఓ. శ్రీనివాసమూర్తి, వ్యవసాయ శాఖ జె.డి. వి.టి.రామారావు, పశుసంవర్ధక జె.డి. వై.వి.రమణ, జిల్లా సహకార అధికారి మధుసూదనరావు, చేనేత, జౌళిశాఖ ఏ.డి. మురళీకృష్ణ, జెడ్పీ సిఇఓ బి.వి.సత్యనారాయణ, మత్స్యశాఖ డి.డి. నిర్మలాకుమారి తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్ ముక్తి బదిలీ యోజన పథకంపై అవగాహన

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సురేష్‌కుమార్

విశాలాంధ్ర-వేపాడ : కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న పీఎం సూర్యగర్ ముక్తి బదిలీ యోజన పథకంపై విద్యుత్ వినియోగదారులు అవగాహన పెంచుకోవాలని విజయనగరం రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ కుమార్ తెలిపారు. మండలంలోని బొద్దాం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పీఎం సూర్యా గర్ ముక్తి బదిలీ యోజన పథకంపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకం యొక్క ప్రయోజనాలు మరియు ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సమావేశంకు బద్దం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరై పథకం యొక్క లబ్దిని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బి.వెంకటరావు,అసిస్టెంట్ ఇంజనీరు సిహెచ్.సూరిబాబు, సిబ్బంది తదితరులు హాజరయ్యి జయప్రదం చేశారు.

అవంతిలో రెండు రోజుల జాతీయ సాంకేతిక సమావేశం

విశాలాంధ్ర-మాకవరపాలెం: స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జనవరి 31, 2025న రెండు రోజుల జాతీయ సాంకేతిక సమావేశం, సినర్జీ 2025 (సినర్జి 2025) అవంతి విద్యా సంస్థలు వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ సాంకేతిక సమావేశం ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎన్ఐటి రాయపూర్ డైరెక్టర్ ఆచార్య ఎస్.వి.రమణారావు, అవంతి జెనరల్ సెక్రటరీ డా.ప్రియాంక, ప్రత్యేక అతిథులుగా డిపార్ట్మెంట్ ఆఫ్ ఈసీఈ ఎన్ఐటి ఆంధ్రప్రదేశ్, డాక్టర్ ఏ.కృష్ణచైతన్య, Phenom Peole సొల్యూషన్ ఆర్కిటెక్ పి.మధురెడ్డి, AWS Devlops, ఇంజనీర్, Cap Gemini సిహెచ్ కిషోర్‌కుమార్, ఐఎన్‌పి రీజియన్ (ఇండో పసిఫిక్) జింకో సోలార్ టెక్నికల్ డైరెక్టర్ శ్రీసాయి చరణ్ కుప్పిలి, మౌరిటెక్ అసోసియేట్ ప్రాక్టీస్ లీడ్ డిజిటల్ 'ఇంజనీరింగ్ శ్రీవాసు సింగంపల్లి, విశాఖపట్నం డైనో పిటిఎస్ జనరల్ మేనేజర్ శ్రీ ప్రకాష్ ఇంటూరి పాల్గొన్నారు. ఈసమావేశాన్ని ముఖ్యఅతిధిగా ఎన్ఐటి రాయపూర్ డైరెక్టర్ ఆచార్య ఎన్.వి.రమణారావు, అవంతి విద్యా సంస్థలు వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అవంతి జెనరల్ సెక్రటరీ డా.ప్రియాంక, ప్రత్యేక అతిధులు జ్యోతి ప్రజ్వలన, ప్రార్థనా గీతంతో ప్రారంభించారు. ఎన్ఐటి రాయపూర్ డైరెక్టర్ ఆచార్య ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ ఇటువంటి సాంకేతిక సమావేశాలు నిర్వాణ నుండి విద్యార్థిని విద్యార్థులు కావాల్సినంత విజ్ఞానాన్ని సంపాదించడానికి వీలు కలుగుతుందని అలాగే విద్యార్థులకు సమాచార నైపుణ్యం, సృజనాత్మకత, క్లిష్టమైన పరిస్థితుల్లో నిర్ణయం తీసుకోగలగడం, పరస్పర సహకారం వున్నపుడు అభివృద్ధి చెంద గలుగుతారు. మీరు ఎన్నుకొనే రంగం ఏదైనా గాని గెలవాలనే తపనతో కష్ట పడి పనిచేయాలి. కష్టపడే తత్త్వం ఒకటే జీవితంలో అభివృది చెందడానికి మార్గం.సాంకేతిక ప్రదర్శనలో మొత్తం 54 సాంకేతిక నమూనాలు ప్రదర్శనలో ఉంచారు ఇందులో అవంతి కళాశాల విద్యార్థులు 43 సాంకేతిక నమూనాలు మరియు ఇతర కళాశాలల విద్యార్థులు 11 నమూనాలు ప్రదర్శనలో ఉంచారు. సాంకేతిక ప్రదర్శనలో అవంతి కళాశాల విద్యార్థులు మొదటి రోజు 225 గ్రూపులు పేపర్ ప్రెసెంటేషన్, 86 గ్రూపులు పోస్టర్ ప్రెసెంటేషన్ లోను పాల్గొన్నారు అలాగే క్విజ్, కోడ్ హంట్ వంటి పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఈసీఈ ఎన్ఐటి డాక్టర్ ఏ. కృష్ణ చైతన్య, Phenom Peole సొల్యూషన్ ఆర్కిటెక్ పి. మధు రెడ్డి, AWS DevOps ఇంజనీర్, విశాఖపట్నం డైనో పిటిఎస్ జనరల్ మేనేజర్ ప్రకాష్ ఇంటూరిచే CSE, EEE, Mech, ECE 42మంది విద్యార్థులకు ఉపన్యాసం ఇచ్చారు. ప్రస్తుత పోకడలపై ఆంధ్రప్రదేశ్ మాజీ పర్యాటక శాఖ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అవంతి ఇంజనీరింగ్ కళాశాల

ప్రిన్సిపాల్ డా. మోహనరావు ముఖ్య అతిధులను సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. సాంకేతిక ప్రదర్శనలో మొత్తం 54 సాంకేతిక నమూనాలు ప్రదర్శనలో ఉంచారు ఇందులో అవంతి కళాశాల విద్యార్థులు 43 సాంకేతిక నమూనాలు మరియు ఇతర కళాశాలల విద్యార్థులు 11 నమూనాలు ప్రదర్శనలో ఉంచారు.సాంకేతిక ప్రదర్శనలో అవంతి కళాశాల విద్యార్థులు మొదటి రోజు 225 గ్రూపులు పేపర్ ప్రెసెంటేషన్, 86 గ్రూపులు పోస్టర్ ప్రెసెంటేషన్ లోను పాల్గొన్నారు అలాగే క్విజ్, కోడ్ హంట్ వంటి పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఈసీఈ ఎన్ఐటి డాక్టర్ ఏ.కృష్ణచైతన్య, Phenom Peole సొల్యూషన్ ఆర్కిటెక్ పి. మధు రెడ్డి, AWS Devlops ఇంజనీర్, Cap Gemini కిషోర్ కుమార్, ఐఎన్‌పి రీజియన్ (ఇండో పసిఫిక్) జింకో సోలార్ టెక్నికల్ డైరెక్టర్ శ్రీ సాయి చరణ్ కుప్పిలి, మౌరిటెక్ అసోసియేట్ ప్రాక్టీస్ లీడ్ డిజిటల్ ఇంజనీరింగ్ శ్రీ వాసు సింగం పల్లి, విశాఖపట్నం డైనో పిటిఎస్ జనరల్ మేనేజర్ శ్రీ ప్రకాష్ ఇంటూరిచే CSE, EEE, Mech, ECE 4 2 విద్యార్థులకు ఉపన్యాసం ఇచ్చారు. ప్రస్తుత పోకడలపై ఆంధ్రప్రదేశ్ మాజీ పర్యాటక శాఖ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. మోహనరావు ముఖ్య అతిధులను సాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

సౌభాగ్యేశ్వరీ అలంకారంలో శ్యామా అమ్మవారు

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలో దేవిపురములో శ్యామా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 2 వ రోజు శ్యామా అమ్మవారుని సౌభాగ్యేశ్వరీ అలంకరణ లో భక్తులకి శుక్రవారం దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవిపురం గురుమాత శ్రీమతి అన్నపూర్ణమ్మ తెలిపారు.అలాగే సాయంత్రం 4 గంటల నుండి సౌభాగ్యేశ్వరీ సహిత వేణు శ్యామా హెూమం నిర్వహించారు.రెండవరోజైన శుక్రవారం అనేక మంది ప్రాంతీయ, పట్టణ, దేశ విదేశీ భక్తులు కూడా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. శ్యామా నవరాత్రి ఉత్సవాల్లో యు. కె నుండి లువెల్ల, వెండీ., యు. ఎస్. ఏ నుండి పాట్రిషియా., ఇటలీ నుండి స్టెల్లా., గోవా నుండి గోపాల్, యు. ఎస్. ఏ లోని శ్రీ విద్యా టెంపుల్ సొసైటీ నుండి షీలా అమ్మ, చారులతా అమ్మలు, హైదరాబాదు నుండి నుండి రమ్యా, వెస్ట్ గోదావరి జిల్లాను నుండి జ్యోత్స్న తదితరులు ప్రత్యేకం గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవిపురం నిర్వాహకులు కందర్ప ప్రభాకర్ శ్రీ విద్య ట్రస్ట్ కార్యదర్శి కందర్ప రమా, ట్రస్ట్ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.